విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, అక్టోబర్ 2024

కొండచిలువనా..?

అయితే నాకేంటి... ఐ డోంట్ కేర్...?

విశాలాంధ్ర-అవుకు: మద్యంమత్తులో ఉన్న ఓ వ్యక్తి కొండ చిలువ అయితే నాకేంటి.. ఐ డోంట్ కేర్ అంటూ కొండ చిలువను భుజంపై వేసుకొని హల్‌చల్ చేసిన సంఘటన మండలం లో కలకలం సృష్టించింది. మండలం లోని సింగన పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో కొండ చిలువను తీసుకొని భుజాలపై వేసు కొని ఉండగా అటుగా వెళుతున్న స్థానికులు గమనించి మద్యం తాగిన వ్యక్తిని అప్ర మత్తం చేసి కొండచిలువను కర్రల సహాయంతో పార ద్రోలారు. కొండ చిలువ పక్కనే ఉన్న ముళ్లపొదల్లోనికి వెళ్ళింది. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కాగా, ఆ వ్యక్తికి ఏమీ కాక పోవడంతో గ్రామస్తులు ఊపిరిపించుకున్నారు.

తుఫాన్ ప్రభావంతో ఉదయం నుంచి చిరుజల్లు

విశాలాంధ్ర -బనగానపల్లె: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండల వ్యాప్తంగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చిరుజల్లులు కురవడం జరిగింది. దీంతో రైతులు రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఇళ్లకు పరి మితం కావాల్సి వచ్చింది. పంట కోతకు వచ్చిన మొక్కజొన్న రైతులు, మినుము, శనగ రైతులు తుఫాన్ మూడ్రోజులు పాటు కొనసాగు తుందని వాతావరణ శాఖ తెలపడంతో ఆందోళన చెందుతున్నారు.

16న పల్లే పండుగ, సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచా యతీ గ్రామంలో ఈనెల 16 బుధవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఎంపీడీఓ సి.శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయా ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

పైపులైను లీకేజీ అరికట్టండి..

విశాలాంధ్ర -బనగానపల్లె: స్థానిక పెట్రోల్ బంక్ సమీపం లో కాట్రెడ్డి వీరా రెడ్డి తోట దగ్గర తారు రొడ్డుపై పైపులైన్ గుంటపడింది. గుంతలో మంచినీటి పైపులైను లీకేజీ వల్ల కొన్ని నెలల నుండి నీరంతా వృధాగా పోతుంటే దీనికి సంబంధించిన అధికారులు మరమ్మత్తులు చేసి, తాగునీటి లీకేజ్‌ని అరికట్టాలన్నారు.

వాకర్లపై దూసుకెళ్లిన వ్యాను

విశాలాంధ్ర - ఆత్మకు రూరల్: పట్టణంలో తెల్లవారు జామున కర్ణాటకకు చెందిన ఓ మినీ వ్యాను శ్రీశైలం వెళ్తూ కేజీ రోడ్డుపై వాకింగ్ చేస్తున్న వారిపైకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో ఆత్మకూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వ్యాన్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కర్ణాటక డ్రైవర్ అతివేగంతో, నిర్లక్ష్యంగా వ్యాను నడపడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

జిల్లా స్థాయికి ఎంపిక..

విశాలాంధ్ర -చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లోని పలు క్రీడాంశములు నందు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు గత నెలలో ఆళ్లగడ్డ వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలందు పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు అండర్-17 కబడ్డీ క్రీడాంశం నందు సమీరా, నాహిద, ఫరీద్ బాష, అండర్-14 కబడ్డీ నందు చిన్న, అండర్-14 బ్యాడ్మింటన్ పి.సోహెల్, అండర్-17 వాలీబాల్ నందు శశికిరణ్, అండర్-14 వాలీబాల్ క్రీడ అంశం నందు షాహిద్, హరినరసింహ, అండర్-14 ఖోఖో మహ మ్మద్ సాదిక్, అండర్-17 ఖోఖోనందు పి.మాబు షరీఫ్, తిమోతి, అండర్-17 యోగ సాజీద్, అండర్-14 యోగ అఖిల్ కుమార్‌లు ఎంపికైనట్లు పీడీ దాదాపీర్ తెలిపారు. వీరు ఈ నెలలో జరగబోయే జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆకాంక్షించారు.

పల్లె ప్రగతి కోసమే పల్లె పండుగ : మంత్రి

విశాలాంధ్ర - నంద్యాల: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మి ంచనున్న రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ నాగరాజు, డ్వామా పీడీ జనార్దన్ రావు, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను నిర్వ హిస్తోందన్నారు. ఇందులో భాగంగా చాపిరేవుల గ్రామంలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామన్నారు. గ్రామాల్లోని కుటుంబాలకు ఏడాదిలో కనీసం వంద రోజుల వేతన ఉపాధి కల్పిస్తున్నామ న్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసం ధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు.

దసరా వేషాల పోటీ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర - నంద్యాల : దసరా పర్వదినం పురస్కరించు కుని నిర్వహించిన సాంప్రదాయ దసరా వేషాల పోటీల విజేతలకు సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకా నంద ఆడిటోరియంలో బహుమతులు అందజేశారు. కళా రాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల కమ్యూనికేషన్స్ సహ కారంతో మధుర స్వీట్స్, నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డి, అచ్చుల నిర్వహణలో దసరా వేషాల పోటీలు, శాస్త్రీయ, ఆధునిక నృత్య పోటీలు నిర్వహించారు. సోమవారం వివేకానంద ఆడిటోరియంలో కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిసౌజన్యంతో 40 వేల రూపాయల నగదు, జ్ఞాపిక బైటిపేట కాళీ టీం ప్రథమ బహుమతి అందుకోగా, ద్వితీయ బహుమతిగా ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మిద్దె శివరాం సౌజన్యంతో 30 వేల రూపాయల నగదు, జ్ఞాపిక అయ్యప్ప స్వామి గుడిపాటి గడ్డ జట్టుకు అందజేశారు. అన్సర్ జ్యువెలర్స్ సౌజన్యంతో తృతీయ బహు మతి హరిజన పేట దుర్గా టీమ్ 20వేల నగదు, జ్ఞాపిక అందుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ రవికృష్ణ, శివరామిరెడ్డి, రామ సుబ్బయ్య వ్యవహరించారు.

నిర్లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

విశాలాంధ్ర - రుద్రవరం : అంగన్వాడీ చిన్నారులకు అక్షరాలతో పాటు ఆట పాటలను నేర్పిస్తూ వారి ఆలన పాలన చూసేందుకు దృఢమైన సంకల్పంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తూ తల్లిదండ్రుల ఆశలను నీరు కారుస్తున్నారు. మండలంలోని మాచి నేనిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కార్య కర్త విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా తమ సొంత పనులను చేసుకుంటూ, ఇంటి వద్దనే ఉంటూ అంగన్వాడీ కేంద్ర నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం అంగన్ వాడీ కేంద్రంలో ఆయా ఇద్దరు చిన్నా రులను కేంద్రంలో ఉంచుకొని అంగన్‌వాడీ సెంటర్‌ను నడుపుతుంది. అంగన్‌వాడీ కేంద్రంలో 12 మంది చిన్నారులు ఉండగా కేవలం ఇద్దరే కేంద్రంలో ఉన్నారు. రికార్డుల్లోమాత్రం పిల్లలం దరూ హాజరైనట్లు నమోదు చేసుకుంటూ తప్పుడు నివేదికలను ఉన్నతా ధికారులకు చూపించి, సొమ్ము చేసు కుంటున్నారు అన్న ఆరోపణలు లేకపోలేదని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వ హణ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించ డానికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవ డమేనని అంటు న్నారు. సంబంధిత ఉన్నతాధి కారులు అంగన్‌వాడీ కేంద్రాల నిర్లక్ష్యపు పనితీరును పర్యవేక్షించి అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం తో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందని టీడీపీ నాయకుడు ఆమదాల మద్దిలేటి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్ల మండల పరిధిలోని ఆమదాల, చౌదరిదిన్నె గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో టిడిపి నాయకులు అమ్మదాల మద్దిలేటి భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుని వచ్చి గ్రామాల అభివృద్ధి కృషి చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఈఓఆర్డి ప్రకాష్ నాయుడు, ఏ పీ ఓ శ్రీవిద్య, సౌదర్దిన్నె సుబ్బారెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విచారణ జరిపి, చట్టపరిధిలో న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మ వారికి వెండి వస్తువులు విరాళం

విశాలాంధ్ర -బనగానపల్లె: సోమవారం నాడు మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ధర్మవరం వాస్తవ్యులు కంది కుంట శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు అమ్మ వారికి 415.140 గ్రాముల హారతిపల్లెం, నంద్యాల వాస్తవ్యులు తియ్యగూర్ శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి అర్ధ కేజీ, అర్ధ కేజీ బరువు గల రెండు వెండి పల్లాలు ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, మాజీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డిలకు అందచేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర - నంద్యాల: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల కలెక్టరేట్‌లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సోమవారం తెలిపారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08514-293903, 08514-293908ను ఏర్పాటు చేసామని, 24 గంటల పాటు మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా అధికారులు స్థానికంగా నివాసం ఉండి అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు.

సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - పాములపాడు : పల్లె పండుగ వారోత్సవాలు గ్రామాల అభివృద్ధికి తోడ్పడతాయని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం లింగాల గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పీఆర్ఏ రాఘవేంద్ర ప్రసాద్, ఏపీవో విమ లమ్మ, టీడీపీ నాయకులు రామలింగేశ్వర రెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు పల్లెలు అభివృద్ధి చెందేందుకు ఈనెల 14 నుండి 20 వ తేది వరకు పల్లె పండగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృదే చంద్రబాబు నాయుడి ధ్యేయం

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా: పల్లెలలో అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసమే పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. పల్లె పండుగ వారో త్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని తాటిపాడు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు, సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గితజయ సూర్య మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక అధ్వాన పరిస్థితికి గ్రామాలు చేరు కున్నాయన్నారు. తాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజీ కాలువలు వంటి కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక పోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నారని వారన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, ఏపీడీ అనువారా బేగం, మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, తహశీల్దార్ చంద్ర శేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ,ఏపీవో గౌరీ భాయ్, హౌసింగ్ ఏఈ జ్యోతి, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, అగ్రికల్చర్ ఏవో కృష్ణారెడ్డి, ఏఈలు బషీర్, నాగేంద్ర, టిడిపి మండల కన్వీనర్ కడియంవెంకటేశ్వర్లు యాదవ్, కృష్ణారెడ్డి, రమణా రెడ్డిదేవ సహాయం, జంగాల పెద్దన్న, గోరసాహెబ్ పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-వెలుగోడు: మండలంలోని మాధవరం గ్రామపంచాయతీ నందు సోమవారం పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు భూపాల్ చౌదరి, ఆదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ శంకరరావు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

భారీ వర్షాలకు రైతులు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : వాతావరణ శాఖ ద్వారా తెలిపిన సమాచారం మేరకు ఈ నెల 16వ తేది వరకు వర్ష సూచన ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్షావలి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షం ఎక్కువగా పడినట్లయితే పొలాల్లో నీరును నిలబడకుండా బయటికి పంపాలన్నారు. ప్రస్తుతం వీలైనంత వరకు పొలంలో పైపాటి ఎరువులు వేసుకోకూడదని, అవసరం అయితే వర్షం తగ్గిన తర్వాత పైపాటి ఎరువులు వేసుకోవాలని సూచించారు.

రూ.42 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ. 42 లక్షలతో నాలుగు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులను సోమవారం ప్రారంభించినట్లు ఏపీడి సాంబ శివరావు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో రూ.10 లక్షలు, అల్లూరు రూ.7 లక్షలు, మాయలూరు రూ.15 లక్షలు, రూపనగుడి రూ. 10 లక్షలతో అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మెరకు నాలుగు గ్రామాల్లో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీఓ రవి ప్రకాష్, పీఆర్ ఏఈ వెంకటయ్య, సర్పంచులు సుదర్శన్ రెడ్డి, బోరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కుల పత్రాల కోసం ఉద్యమించాలి

విశాలాంధ్ర-డోన్ : మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ కులపత్రాల కోసం అందరూ కలిసికట్టుగా ఉండి ఉద్యమించాలని ఆ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులు డి.రంగన్న అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని ఆర్ఎంపీ బాలమద్దయ్య కార్యాలయంలో ఆయన డోన్ అధ్యక్షుడు ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాసి, మాదారి కురవలు గ్రామాలకు దూరంగా ఉండి అడవిలో గొర్రెలు మెప్పుకుంటూ దుర్భర జీవితం గడుపు తుండడంతో ఎస్సీ ధృవపత్రాలు ఇవ్వాలని అప్పట్లోనే రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ పొందుపరచాడన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు తమ అధికారంలోకి రాగానే కురువలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీని అమలు చేయాలని ఆయన కోరారు. మాదాసి మాదారి కురవ సంఘం బత్తిన మునిస్వామి, పెద్ద రాజులు, బాల మద్దిలేటి, వెంకటరమణయ్య, రంగనాథం, శివ, కిషన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నేడు మిడుతూరులో పల్లె పండగ కార్యక్రమం

విశాలాంధ్ర -మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరులో జరిగే పల్లె పండగ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు మంగళవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ఆవరణ యందు జరిగే పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు ఎమ్మెల్యే హాజరై ప్రజా వేదికలో భాగంగా ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు టీడీపీ నాయకులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని పెట్రోల్ బంకు సమీపంలో సోమ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యా యని 108 ఈఎన్‌టీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు నుండి బనగానపల్లెకు వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు పెట్రోల్ బంకు సమీపంలో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో మరొకరికి తీవ్ర గాయాల య్యాయన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా బీసీ కార్పోరేషను ఈడీ, మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ వైద్యసిబ్బందిని కోరారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంజులవాణి, ఈఓఆర్‌డీ తాహీర్‌హుసేన్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి చంద్ర కళలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పల్లె అభివృద్ధి కోసమే పల్లె పండుగ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: గ్రామాల అభివృద్ధి టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం మండ లంలోని అహోబిలం గ్రామంలో పల్లె పండగ-గ్రామ వారో త్సవాల కార్యక్రమం చేపట్టారు. రూ.40 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మా ణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దిగువ అహోబిలంలో ప్రహ్లాద వరదస్వామికి, అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జిల్లా హౌసింగ్ పీడీ వెంకట సుబ్బయ్య, పీఆర్ డీఈ నర సింహుడు, ఎంపీడీఓ మహబూబ్ ఖాన్, పీఆర్ ఏఈ కమాల్ సాహెబ్, ఏపీవో గణేష్, పంచాయతీ కార్యదర్శి నరసింహుడు, కర్నూలు ఉమ్మడి జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శిరివెళ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ- ప్రగతికి అండగా వారోత్సవాల సందర్భంగా మహాదేవపురం బోయల కుంట్ల, గుండంపాడు తది తర గ్రామాల్లో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిల ప్రియ ఆదేశాల మేరకు బోయలకుంట్ల గ్రామంలో మండల టీడీపీ ఇన్చార్జ్ కాటంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డ్వామా పీడీ ఎస్ జనార్దన్ రావు, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస శర్మ, పీఆర్ఏఈ రవికుమార్, ఏపీఓ రామసుబ్బయ్య, పీఎస్‌లు బట్టు కుమార్, జగదీశ్వర్ రెడ్డి, సచివాల సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు డెవలప్మెంట్ నిధులు విడుదల చేసి, పూర్వ వైభవానికి నాంది పలికిందని అన్నారు.

విశాలాంధ్ర-నందికొట్కూరు : పల్లెలు అభివృద్ధి చెందాలని ఉద్దే శంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని చేప ట్టడం జరిగిందని నియోజ వర్గం ఎమ్మెల్యే జయ సూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోనేటమ్మ పల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొని గ్రామంలోని ఎస్సీ కాలనీలో 30 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు రఘురామిరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఈఓఆర్‌డీ సుంకన్న, ఏపీవో అలివేలమ్మ, పంచాయతీ కార్యదర్శి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా 105 మద్యం దుకాణాల కేటాయింపు

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లాలో మద్యం దుకా ణాల కేటాయింపు పారద ర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలి పారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డిప్పు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్, ఏఎస్పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాత్రి కేయులతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకా ణాల కేటాయింపు ప్రక్రియ సజావుగా, పారద ర్శకంగా ముగిసింద ని, రాష్ట్ర ప్రభు త్వ ఈనెల 16నుంచి నూతన మద్యం పాల సీ విధానాన్ని అమలు చేయాలని సూచిం చిందన్నారు. జిల్లాలో 105 మద్యం దుకా ణాల లైసెన్సుల కుగాను 2221 దరఖాస్తులు స్వీకరించా మన్నా రు. దరఖాస్తుల ద్వారా రూ.40 కోట్ల 42 లక్షల మొత్తం వసూలైందన్నారు. లక్కీ డిప్ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క దుకాణదారునికి టోకెన్ నెంబర్ కేటా యించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన దుకాణదారులు వార్షిక ఫీజు మొత్తంలో 1/6వంతు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా, ప్రశాంతంగా ముగిశాయి: ఆలయ కమిటీ అధ్యక్షుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణం లోని విశ్వరూప నగర్‌లోని కాళికా మాత ఆలయంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలను దిగ్విజయంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సహ కరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ అధ్యక్షుడు దురుగడ్డ రవీంద్రా చారి కృతజ్ఞతలు తెలిపారు. సోమ వారం ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో ప్రతినిత్యం కాళికామాతకు ప్రత్యేక అలంకరణలు, సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద న్నారు. ఈ ఏడాది మహిళా కమిటీ , యువజన కమిటీ, పండుగ కమిటీలను నూతనంగా ఎన్నుకొని వారందరి సహకారంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు రవీంద్రచారి తెలిపారు.

మహాశక్తి స్వరూపిణిగా ఆళ్లగడ్డ కాళికాంబ అమ్మవారు : ఆళ్లగడ్డలో వెలసిన శ్రీ కాళికామాత మహా మహి మాన్వితురాలని ఆలయ కమిటీ అధ్య క్షులు రవీంద్రాచారి తెలిపారు. గతంలో ఈ అమ్మవారి విగ్ర హాన్ని తయారుచేసిన శిల్పులు నియమ నిష్ఠలతో కఠోర ఉపవాసాలతో అమ్మవారి విగ్రహాన్ని తయారుచేసి ఇక్కడ ప్రతిష్టిం చడం జరిగిందన్నారు. తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఒకప్పుడు ఈ అమ్మవారి వద్దకు వచ్చి పూజలు చేయగా ఆయనకు రాజకీయపరంగా ఎన్నో ఉన్నత పదవులు లభించడం జరిగిందన్నారు. గతంలో దసరా ఉత్సవాలలో ఇక్కడ నాట్య ప్రదర్శన చేసిన కళాకారిణి ప్రస్తుత అమెరికాలో డాన్సర్‌గా వెళ్లిందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రామాచారి విశ్వకర్మ, దురుగడ్డ సావిత్రమ్మ, ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

LOST OF PASSPORT

Lost my original INDIAN PASSPORT NO. N9548826, Date 04-07-2016 Issued at VISAKHAPATNAM and Expiry date 03-07-2026.The said lost my Passport while going to Xerox Center Travel Near byrmal street, Nandyal, date 07-10-2024, If any one founded send to GONTLA MUKUNDA VYSHNAVI, H.NO 29-178-29H, Sivaji Ngar, SBI Colony, Nandyal, CELL NO.8886390349

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, అక్టోబరు 2024

కూటమి లొల్లితో విద్యార్థులు పస్తులు

విశాలాంధ్ర, ఆదోని రూరల్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు పూర్తయినప్పటికీ గ్రామాల్లో కూటమి నాయకుల తగాదాలు ఏమాత్రం సర్దుమనగలేదు. కూటమి నాయకుల మధ్య విభేదాలతో మండలంలోని ఆరెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పస్తులు ఉండాల్సిన దీనస్థితి నెలకొంది. కూటమిలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం జనసేన పార్టీకి కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉన్నారు. అయితే సోమవారం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు శంకర్‌రెడ్డి మరికొందరు కార్యకర్తలతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని అడ్డుకున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు మంచి పౌష్టికాహారం అందించి తోడ్పాటు అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకువస్తే కూటమి నాయకులు తమ స్వలాభం కోసం విద్యార్థులను పస్తు పెట్టడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు మండిపడుతున్నారు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యాన్ని వివరణ కోరగా దసరా సెలవుల ముందు శ్రీ రాజేశ్వరి పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించే వారని, త్రిసభ్య కమిటీ నిర్ధారణ మేరకు రాఘవేంద్ర పొదుపు లక్ష్మి గ్రూప్‌నకు చెందిన తిమ్మప్ప ఓసి తెచ్చారని, ఆ ఆర్డినెన్స్‌ను ఎంఈఓకు పంపామన్నారు. ఆదివారం తిమ్మప్పకు ఫోన్‌చేసి పిల్లలు పాఠశాలకు వస్తారు మధ్యాహ్నం భోజనం వడ్డించాలని తెలిపామన్నారు. అయితే ఉదయం వంట గది దగ్గరికి తిమ్మప్ప వచ్చేసరికి కూటమి నాయకులు తాళాలు తెరవకుండా అడ్డుకోగా జరిగిన సంఘటన ఎంఈవోకు తెలియజేయగా తప్పనిసరిగా విద్యార్థులకు భోజనం పెట్టాల్సిందేనని ఆదేశించడంతో తిమ్మప్ప ఇంటిదగ్గర భోజనం వండుకొని తెచ్చారన్నారు. సమస్య రేపటితో సద్దుమనుగుతుందని భావిస్తున్నట్లు వివరించారు.

పల్లె పండుగ" కార్యక్రమానికి శ్రీకారం

- జిల్లాలో రూ. 82 కోట్లతో 1562 పనులు ప్రారంభం
- గొందిపర్లలో రూ.41.62 లక్షలతో ఫార్మ్ పాండ్స్, సిసి రోడ్లు, గోకులాలకు భూమి పూజ కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : "పల్లె పండుగ" కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా రూ.82 కోట్లతో 1562 పనులకు శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో "పల్లె పండుగ వారోత్సవాల్లో" భాగంగా ఇందిరమ్మ కాలనీలో మంజూరైన రోడ్లు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులకు కలెక్టర్ పి.రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి భూమిపూజ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.4500 కోట్లతో 30 వేలకు పైగా పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో రూ.82 కోట్లతో 1562 అభివృద్ధి పనులను చేపట్టనున్నామని తెలిపారు. కాగా కోడుమూరు నియోజకవర్గంలో రూ.12.65 కోట్లతో, కర్నూలు మండలంలో రూ. 4.28కోట్లు, గొందిపర్ల గ్రామంలో రూ.41.62 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని కలెక్టర్ తెలిపారు.. గొందిపర్ల గ్రామంలో రూ.14లక్షలతో 8 ఫామ్ పాండ్స్, రూ.6.15 లక్షలతో ఫీల్డ్ చానల్స్, రూ.12 లక్షలతో సిసి రోడ్స్, రూ. 4.6 లక్షలతో గోకులాలు, ఇతర పనులకు రూ.4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద మొదటి దశలో ఈ పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద మళ్లీ ఏప్రిల్ నెలలో కూడా కొత్తగా పనులు చేపట్టే అవకాశం ఉందని వెల్లడించారు. గ్రామ సభలు నిర్వహించుకొని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ "పల్లె పండుగ" కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి పల్లెలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రమంతటా అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500 కోట్లతో 30 వేల పనులను చేపడుతోందని తెలిపారు. అలాగే 3 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు, 500 కిలోమీటర్ల బిటి రోడ్లను, 25 వేల గోకులాలను, 10 వేల ఎకరాల నీటి సంరక్షణ కందకాలను అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దనుందని ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిపిఓ భాస్కర్, సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల కేటాయింపునకు లాటరీ ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జిల్లాలో మద్యం షాపులకు సంబంధించిన లాటరీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పర్యవేక్షణలో మద్యం షాపుల అనుమతుల కొరకు లాటరీ పద్ధతితో టోకెన్ తీసి కలెక్టం షాపుల కేటాయింపును ప్రారంభించారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 99 షాపుల కోసం 3046 దరఖాస్తులు వచ్చాయని వీటిని ఆయా స్టేషన్ల పరిధిలోని మద్యం షాపుల వారిగా వచ్చిన దరఖాస్తులను నూతన మద్యం పాలసీ ప్రకారం లాటరీ పద్ధతిలో పారదర్శకంగా మద్యం షాపుల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. కర్నూలు 31, కోడుమూరు14, ఎమ్మిగనూరు15, ఆదోని 12, కోసిగి 04,ఆలూరు 09, పత్తికొండ 14, మొత్తం 99 షాపులకు లాటరీ పద్ధతిలో కేటాయించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ చిరంజీవి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీదేవి, పర్యవేక్షణ అధికారి సుధీర్‌బాబు, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - ఆదోని క్రైమ్ : మాధవరం గ్రామం సర్వేనెంబర్ 148ఏ లో 18 ఎకరాల 20 సెంట్లు రాంపురం గ్రామానికి చెందిన సులేమాన్, షేక్ శుకూర్ , షేక్ రజాక్ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మణ నాయక్, సిపిఐ నాయకులు బసాపురం గోపాల్, ఆదోని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్‌తో కలిసి మేమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన భూమిని మస్తాన్ షాప్ కుటుంబ సభ్యులు సాగుచేస్తూ జీవనం చేసేవారని, కుటుంబ పరిస్థితుల వలన కర్ణాటకలో వలస వెళ్లి బాధితులు జీవనం కొనసాగించారు. సాగు భూమిని సూగూరు మల్లికార్జున రెడ్డి, కాలింగ్ రెడ్డి, అనిమిరెడ్డి, నరసప్ప, ఈరమ్మ లకుకౌలుకి ఇవ్వడం జరిగిందని, భూ హక్కుదారులకు తెలపకుండా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చుకొని బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరగా స్పందించిన ఆయన మంత్రాలయం ఎమ్మార్వో తో మాట్లాడి విచారణకు ఆదేశించాలని, నిజమైన హక్కుదారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

వైభవంగా మాల మల్లేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర, హొళగుంద: నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. స్వామివారికి పూజారులు తెల్లవారు జామున 4 గంటలకు పంచామృతాభిషేకం, రుద్రాభి షేకం, మంగళ హారతి నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా స్వామివారి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. స్వామివారి రథాన్ని భక్తులు మేళ తాళాలు, బీరప్ప డోలు తో కాడ సిద్ధప్ప మఠం నుండి సాయంత్రం 6 గంటలకు స్థానిక ఎదురు బసవన్న గుడి వరకు జయ జయ ధ్వనులతో భక్తిశ్రద్ధలతో లాగారు. రథోత్సవంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై బాల నరసింహులు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

రథోత్సవంలో గ్రామ పెద్దలు మల్లన్న గౌడ, తిమ్మయ్య, దాక్య నాయక్, సోమప్ప, రామలింగన గౌడ, రాము నాయక్, ఈర నాగప్ప, సర్పంచ్ వన్నమ్మ, పార్వతి బాయ్, ఎంపీటీసీ సంధ్య భాయి పాల్గొన్నారు.

రైతులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందని రబి సీజన్ ప్రారంభం అయిన అక్టోబర్ 15 వచ్చిన నేటికి శనగ విత్తనాన్ని పూర్తిగా పంపిణీ చేయడంలో విఫలమైందని జెడ్పీ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి విమర్శించారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ గడిచిన 5 ఏళ్ళల్లో ఎన్నడూ కూడా రైతులకు ఇంత ఆలస్యంగా శనగ విత్తనం పంపిణీ చేయలేదని ఈ ఏడాది అక్టోబర్ 15 వచ్చిన శనగ విత్తనం పంపిణీ చేయకపోవడంతోనే కూటమి ప్రభుత్వానికి రైతులపై ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌లో నాణ్యమైన శనగ విత్తనం ధర క్వింటం రూ. 7100ల కే అందుబాటులో ఉండగా ప్రభుత్వం మాత్రం సబ్సిడీ ఇస్తున్నామని గొప్పలు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా 50 శాతం సబ్సిడీతో శనగ విత్తనాన్ని అందించామన్నారు. పెట్టుబడి సహాయం రూ.20 వేలు అందించడంలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు.

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర, ఆదోని రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టీయూ ఆదోని పట్టణ శాఖ అధ్యక్షులు రవి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వీస్ మొత్తం ఉద్యోగుల దాచుకున్న డబ్బు నుంచి పిఎఫ్(జీపీఎఫ్) లోన్లు, ఎపిజిలిఐ(ఏపీజీఎల్ఐ) ఫైనల్ పేమెంట్స్, సంపాదిత సెలవులు పెట్టినవారికి నగదు మంజూరు చేయాలన్నారు. మెడికల్స్ బిల్స్ అన్ని ఎన్ క్యాన్ చేయటంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని మండిపడ్డారు. ఎస్టీయూ ఆదోని సీనియర్ నాయకుడు లాక్యనాయక్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు 30శాతం (ఐఆర్) ప్రకటించాలని కోరారు. బోధనకు ఆటంకంగా ఉన్న యాపులను రద్దు చేయాలని, సిఫారసు బదిలీలను ఆపాలన్నారు. సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్,ఎస్టీయూ సీనియర్ నాయకులు ప్రహ్లాద, సుధాకర్ బాబు,ఖలీల్, జుబీర్, ప్రసాద్, విజయ్, ఉరుకుందప్ప, మారయ్య, శ్రీరాములు, నిరంజన్ రెడ్డి, జయరాముడు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారులు తల్లిదండ్రుల చెంతకు

విశాలాంధ్ర - కర్నూలు క్రైమ్ : మారుతి మెగాసిటి శ్రీ నిధి అపార్ట్ మెంట్ నుండి ఎమ్.అభినవ్ రెడ్డి (6), సి. హరి చరణ్(5) రూ.10 నోటు తీసుకొని జామ కాయలు కొనుక్కోవడానికి ఉదయం 7.30కు ఇంటి నుండి బయటకు వచ్చి కనిపించకుండా పోయారు. తండ్రి ఉద్యోగ రీత్యా బయటకు వెళ్ళి పోయాడు. తల్లి గృహిణి ఇంటిలో ఉన్నది. ఎంతసేపటికి పిల్లలు ఇంటికి రాలేదని గమనించి కర్నూలు మూడవ పట్టణ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు త్రీ టౌన్ సిఐ మురళీధర్ రెడ్డి, కర్నూలు త్రీ టౌన్ ఎస్సై మన్మథ విజయ్ బృందాలుగా ఏర్పడి సమాచారాన్ని పోలీసు వాట్సాప్ గ్రూపులలో, ఆటోడ్రైవర్లకు సమాచారాన్ని చేరవేశారు. సి.క్యాంపు ఎంప్లాయిస్ కాలనీ మహిళలు ఈ పిల్లలను గుర్తుబట్టారు. ఆ పిల్లలు చదివే మాంటి స్సోరి స్కూల్ ఆటో డ్రైవర్లకు (ఉపేంద్ర నాయక్ - అరోరా నగర్, యు.బుజ్జి మాంటిస్సోరి స్కూల్, బాలరాజు మాంటిస్సోరి స్కూల్) సమాచారాన్ని అందించారు. కర్నూలు త్రీ టౌన్ పోలీసులు, ఆటో డ్రైవర్ల సహాయంతో కర్నూలు అరోరా నగర్, జమ్మిచెట్టు దగ్గర ఇద్దరు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు ఉదయం 11 గంటలకు కౌన్సి లింగ్ చేసి పిల్లలను అప్పగించారు. త్రీ టౌన్ పోలీసులను, ఆటో డ్రైవర్లను ఎస్పీ జి.బిందు మాధవ్ సన్మానించి అభినందించారు.

కొడుకు,కోడలు నుండి నన్ను రక్షించండి

విశాలాంధ్ర-కర్నూలు క్రైమ్ : ఆస్తులు రాసి ఇవ్వాలంటూ నాకొడుకు, కోడలు నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రాణ రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని కర్నూలు, పాతబస్తీకి చెందిన జె. సరస్వతి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. 48 ఫిర్యాదులు వచ్చాయి.

నేను బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నాను. తెలిసిన వ్యక్తి ద్వారా హైదరాబాదులో ఉన్న హరి ప్రసాద్ రెడ్డి, హైదరాబాదులో ఐటీ సాఫ్ట్ వెర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నా దగ్గర నుండి రూ. 2.30 లక్షలు తీసుకొని మోసం చేశాడని దేవనకొండ మండలం, బేతపల్లి గ్రామంకు చెందిన శివకేశవరెడ్డి ఫిర్యాదు చేశారు.

కూటమి ప్రభుత్వంతో గ్రామాల్లో పండుగ వాతావరణం

విశాలాంధ్ర, నందవరం : కూటమి ప్రభుత్వంతో గ్రామాల్లో అభివృద్ధి, తాగు, సాగునీరు అందించడంతో పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. గడిచిన వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో ఒక చిన్న అభివృద్ధి పని కూడా జరగలేదని, నేడు ఆ గ్రామాలు అభివృద్ధి పనులకు పునాదులు పడుతున్నాయన్నారు. సోమవారం ఉపాధి హామీ నిధులతో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు సర్పంచ్ మునెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హాలహర్విలో రూ. 10లక్షలతో సిసిరోడ్డు, డ్రైనేజీ, జల్ జీవన్ మిషన్ రూ. 63లక్షలతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు, నూతన సచివాలయం ప్రారంభం, రూ. 2.10 లక్షల మినీ గోకులం శంకుస్థాపన, బివి కాలనీలో విద్యుత్ స్థంబాలు, లైట్లు ప్రారంభించారు. జగ్గాపురం లో రెవెన్యూ రికార్డులో ఆన్ లైన్‌లో జగ్గాపురం పేరును లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దాన్ని గెజిట్ ద్వారా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి కోసం జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 26లక్షలు పైప్లైన్లు, రైతు సేవ కేంద్రం ప్రారంభించడం, రూ. 10లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ, 2.10లక్షలతో మినీ గోకులం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు ధర్మపురం గోపాల్, ఖాసీంవలి, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దావీదు మాజీ ఎంపిటిసి లక్ష్మీదేవమ్మ, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే శ్యాంబాబు

విశాలాంధ్ర-పత్తికొండ: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ, చక్కరాళ్ళ, దూదేకొండ గ్రామాలలో రూ.30 లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి మళ్లించి అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం చక్రాళ్ళలో పూర్తయిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక, ఈవో నరసింహులు, ఎంపీటీసీ రాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి కూటమి పెద్దపీట

విశాలాంధ్ర ఓర్వకల్లు : ఓర్వకల్లు గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. సీఎంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక ఓర్వకల్లు మండలానికి రెండు కోట్ల 31 లక్షలు మంజూరు అయ్యాయని వీటితో గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి అభివృద్ధి చేస్తామని ఇంకా మిగిలి ఉన్న సమస్యలకు 1కోటి 50 లక్షలకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టరుకు పంపామని, వాటిని కూడా మంజూరు చేశారని తెలిపారు. మండలంలో నిరుద్యోగుల కోసం స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ ఏర్పడుతున్న పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. పాణ్యం ఈఈ పిఆర్ఐ నాగిరెడ్డి తాసిల్దార్ విద్యాసాగర్ ఎంపీడీవో శ్రీనివాసులు ఈఓఆర్డి సుబ్బరాయుడు ఏ ఈ పి ఆర్ సురేంద్ర నాథ్ రెడ్డి మండల కన్వీనర్ గోవిందరెడ్డి టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి రాంభూపాల్ రెడ్డి నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి లొద్దిపల్లె పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి 105 వినతి పత్రాలను స్వీకరిం వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి పునాదిరాయి

తుగ్గలి, విశాలాంధ్ర: ఎర్రగుడి గ్రామంలో పది లక్షలతో పీర్ల గుడి దగ్గరనుండి పెద్దమ్మ గుడి వరకు సీసీ రోడ్డు, ఇరువైపులా మురికినీటి కాలువలకు, అలాగే పగిడిరాయి గ్రామంలో ఐదు లక్షలతో ఆంకాలమ్మ గుడి నుండి ఊరి బావి వరకు, మరో ఐదు లక్షలతో రామచంద్ర ఇంటి దగ్గరనుండి పాత సచివాలయం వరకు,సీసీ రోడ్డు, ఇరువైపులా మురికినీటి కాలువలు, అలాగే అమినాబాద్ గ్రామంలో ఒక లక్షా అరవై వేలతో యల్లారెడ్డి ఇంటి దగ్గర నుండి చందోలి నాగేంద్ర ఇంటి వరకు, అలాగే నాలుగు లక్షల ఇరవై వేలతో కురావ రామాంజనేయులు ఇంటి దగ్గరనుండి కే సురేష్ ఇంటివరకు, అలాగే రూ.4.20 లక్షలతో దాసరి హనుమేష్ ఇంటి దగ్గరనుండి రాంబాబు ఇంటి వరకు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీడీఓ విశ్వ మోహన్,ఈ.ఓ.ఆర్.డి శ్రీహరి, మాజీ శాలివాహన ఫెడరేషన్ చెర్మెన్ తుగ్గలి నాగేంద్ర, ఏ.పి.ఓ హేమ సుందర్ లు భూమి పూజ చేశారు.

సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర, సి.బెళగల్. బ్రాహ్మణ దొడ్డి మారం దొడ్డి గ్రామాల్లో ఎంపీడీవో రాణెమ్మ అధ్యక్షతన సోమవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఏపీఓ రామన్న, జేఈ రంగస్వామి, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్, మారం దొడ్డి సర్పంచ్ రాఘవేంద్ర, ఎంపీటీసీ ఉమామహేశ్వరమ్మ, జక్రియ, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పండుగ వాతావరణం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడుబూరు మండలంలోని కంబళదిన్నె, జాలవాడి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కంబళదిన్నెలో మూడు చోట్ల రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే జాలవాడి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో రెండు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీఓ జయరాముడు, పంచాయతీ రాజ్ ఏఈ ఖాదర్ బాషా, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ ఖాదర్ బాషా, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, టీడీపీ నాయకులు ఏసేపు, ముక్కన్న, విజయ్‌కుమార్, ఈరప్ప నాయుడు, భీమ్ రాయుడు, యంకన్న, కంబగిరి పాల్గొన్నారు.

కౌతాళం మండలంలో..

విశాలాంధ్ర (కౌతాళం రూరల్) : కౌతాళం ఎన్టీఆర్ నగర్లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, శివప్ప నగర్‌లో 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, అలాగే మండల పరిధిలోని పొదలకుంటలో 9 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, కాత్రికిలో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం టీడీపీ నియోజకవర్గ నాయకుడు రాఘవేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. 8 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. 45 వేల కోట్ల రూపాయలతో 30 వేల అభివృద్ధి పనులను చేపట్టడానికి కూటమి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, మాజీ ఎంపిటిసి చౌదరి బసవరాజు, జనసేన మండల అధ్యక్షుడు రామాంజిని, ఎంపీడీవో సుబ్బరాజు, తాసిల్దార్ మల్లికార్జున స్వామి పాల్గొన్నారు.

క్రిష్ణగిరి మండలంలో..

విశాలాంధ్ర, కృష్ణగిరి : ఆమకతాడు, కర్లకుంట, పుట్లూరు గ్రామాల్లో ఎంపీడీవో మోహన్ కుమార్ సోమవారం సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఆమకుతాడు గ్రామపంచాయతీకి రూ.20 లక్షలు సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ జాకీర్ హుస్సేన్ , ఉపాధి ఏపీవో నాగసులోచన, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, గ్రామ సర్పంచ్ సర్వేశ్వరి, టెక్నికల్ అసిస్టెంట్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకుందాం

విశాలాంధ్ర, ఆదోని రూరల్ : ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా జరుపుకుందామని ఏపీవిబిఎస్ వాల్మీకి సంఘం జిల్లా కార్యదర్శి నాగులుటి పరమేష్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం మంచి శుభ పరిణామం అన్నారు. పట్టణ, గ్రామ ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకునేందుకు సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా వాల్మీకి బోయ కుటుంబాలలో వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ జాతి ఐక్యతను చాటుకోవాలని కోరారు మండల ఉపాధ్యక్షులు ఈరన్న,పట్టణ,మండల కార్యదర్శులు వీరారెడ్డి వీరాంజనేయులు, హనుమంతు రెడ్డి, ఆరెకల్ నాగరాజు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థులు చదువులో ముందుండాలి

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల : కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థులు చదువులో ఎల్లప్పుడూ ముందుండాలని కేఎంసి ప్రిన్సిపాల్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండు వారాల ఫౌండేషన్ కోర్స్ ప్రారంభస్త్రట. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నరసమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని, హాజరు శాతం 75 శాతానికి తగ్గకుండా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల గురించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. సర్వజన వైద్యశాల సూపరింటెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య ఎంతో ఉన్నతమైనదని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.రేణుక, డాక్టర్.విజయా నంద్ బాబు, హాస్టల్ ఇన్‌చార్జిలు ప్రొఫెసర్ మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్ సోమశేఖర్ యం.ఇ.యు కో-ఆర్డినేటర్ డా.సింధియా శుభప్రద, పాల్గొన్నారు.

16న గ్రహణం మొర్రి శిబిరం

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్ బసవతారకం ఇండోర్ అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో 16వ తేదీన ఉచిత గ్రహణం మొర్రి (పెదవి చీలిక, అంగిలి చీలిక) స్క్రీనింగ్ క్యాంపు సమగ్ర శిక్ష కర్నూలు కార్యాలయ&లోని సమావేశ మందిరంలో ఉదయం 9.00 గంటల నుండి 1.00 గంట వరకు నిర్వహించబడునని సమగ్ర శిక్షా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, జిల్లా విద్యాశాఖాధి కారి కె.సామియేలు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణం మొర్రి 6 నెలల వయస్సు నుండి 50 ఏళ్ల వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇసుక విధానంపై గ్రామసభలు

విశాలాంధ్ర, కౌతాళం: ఇసుక విధానంపై గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఈ సభలకు ఆదోని సబ్ కలెక్టర్ హాజరవుతారని తాసిల్దార్ మల్లికార్జున స్వామి తెలిపారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా మండలంలోని అధికారులు పోలీస్ అధికారులు, ఎంపీడీవో, ఏపీవో, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్పంచులు అందరూ ఈ సభలలో పాల్గొనాలని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌లు ఉన్న గుడి కంబాలి, మరలి, నదిచాగి, గ్రామాలలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి గ్రామ సభలు ప్రారంభమవుతారని తప్పనిసరిగా అందరూ పాల్గొనాలని తెలిపారు. ప్రజలు, సంఘాల నాయకుల సమక్షంలో గ్రామ సభలు జరుగుతాయన్నారు.

ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లపై చర్య తీసుకోవాలి

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : సిజరిన్ కాన్పుల పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న ఎమ్మినూరు పట్టణంలో ఉన్న సునీత నర్సింగ్ హోమ్,రేఖా నర్సింగ్ హోమ్,శిల్పా నర్సింగ్ హోమ్,శక్తి నర్సింగ్ హోమ్, తదితర ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌ల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ సోమవారం ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చామని సమైక్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణిమ్మ, యు.ఈరమ్మ తెలిపారు. సిజరిన్ కాన్పుకు ముందు మత్తు ఇంజక్షన్ కు రూ.2 వేలు సిజరిన్ కాన్పు కిట్టు రూ.3 వేల నుండి రూ.5 వేలు దీంతోపాటు బిడ్డ అడ్డం తిరిగిందని చెప్పి అదనంగా రూ.10 వేలు, చివరికి సిజరిన్ ఫీజు రూ.30 వేలు ఇలా ముక్కు పిండి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు నాగవేణి, ఈరమ్మ, వెంకటలక్ష్మి, సరోజ పాల్గొన్నారు

ప్రభుత్వ మెడికల్ కళాశాల పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ మెడికల్ కళాశాల పనులను తక్షణమే ప్రారంభించాలని విద్యార్థి, యువజన జేఏసీ నాయకులు శ్రీనివాసులు, వినోద్ సోమవారం జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆదోనిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేశారని, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో వైసీపీ ఓటమి పాలు కావడంతో వైద్య కళాశాల పనులు ఆగిపోయాయన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీరేష్, తిరుమలేష్, సోమశేఖర్, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -పెద్దకడబూరు : కంబళదిన్నె గ్రామానికి చెందిన గూలెప్ప అనే వ్యక్తి సోమవారం జాలవాడి గ్రామ సచివాలయ సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఒళ్లంతా మంటలు వ్యాపించడంతో తట్టుకోలేక ముళ్ళ కంపల్లోకి పడిపోయాడు. చుట్టుపక్కల వారు అప్రమత్తమై మంటలు ఆర్పివేసి 108 ద్వారా గూలెప్పను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. బాధితుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గూలెప్ప ఆత్మహత్యాయత్నానికి కుటుంబ కలహాలా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని పలువురు చర్చించుకుంటున్నారు.

అందుబాటు ధరలకే విలాస గృహోపకరణాలు

విశాలాంధ్ర-కర్నూలుసిటీ: విలాసవంతమైన గృహోపకరణాలు అందుబాటు ధరలకే మన కర్నూలుకు వచ్చాయని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ తెలిపారు. సోమవారం స్థానిక నంద్యాల రోడ్డు చెక్‌పోస్టు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మల్లికార్జున ఫర్నిచర్ వరల్డ్ షోరూంను టిజి వెంకటేష్ ప్రారంభించి మాట్లాడుతూ నగర వాసులు తమ గృహాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకోవాలంటే ఒక్కసారి మల్లికార్జున ఫర్నిచర్ వరల్డ్ సందర్శించాలన్నారు. 40 శాతం తగ్గింపు ధరలతో పాటు నెలవారి కంతులు చెల్లించే విధంగా వెసలు బాటు కల్పిస్తున్నారన్నారు. గతంలో మహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని.. ప్రస్తుతం మల్లికార్జున ఫర్నిచర్ వరల్డ్ అన్ని రకాల ఫర్నిచర్ ఒకే చోట అందుబాటులో ఉంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తాము నాలుగు దశాబ్దాలుగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు దారు లకు నమ్మకమైన ఫర్నిచర్ అందించడంతోనే ఈ స్థాయిలో ఉన్నా మన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకటరెడ్డి, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com కర్నూలు, మంగళవారం 15, అక్టోబరు 2024

ఆరు నెలల బాబుకు కిడ్నీల్లో రాళ్లు తొలగింపు..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆరు నెలల బాబు కిడ్నిలో నాలుగురాళ్ళు ఉండటం గమని ంచిన కిమ్స్ వైద్యులు చికిత్స చేసి తొలగించిన సంఘటన చోటు చేసుకుంది. డాక్టర్ కథనం మేరకు ఆరు నెలల పిల్లలంటే అత్యంత సున్నితమైన అవయవాలు కలిగి ఉంటారు. కానీ, ఆ వయసులో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడడం అంటే.. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. అలాంటిది రెండు కిడ్నీల్లోనూ రెండేసి రాళ్లు, అవీ పెద్ద పరిమాణంలో ఏర్పడడంతో ఆ బాబుకు మూత్రవిసర్జన ఆగిపోయి, పొట్ట ఉబ్బిపోయింది. ఇంత చిన్నవయసులో రెండు కిడ్నీల్లో రెండేసి రాళ్లు ఏర్పడడం ఆంధ్రప్రదేశ్‌లో ఇదే తొలిసారి. లక్ష మందిలో కేవలం పది మందికే ఇలాంటి సమస్య తలెత్తుతుంది. ఆ బాబుకు ఎండోస్కొపిక్ విధానంలో మొత్తం నాలుగు రాళ్లను తొలగించి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఊరట కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరా లజిస్టు, ఆంద్రాలజిస్టు, లాప్రోస్కొపిక్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ వై.మనోజ్ కుమార్ తెలిపారు. "ఆరు నెలల బాబుకు మూత్రవిసర్జన కాకపోతుండడం, పొట్ట బాగా ఉబ్బిపోవడంతో బాబు తల్లి, మేనమామ కలిసి ఆస్పత్రికి తీసుకొచ్చారు. బాబు తండ్రి సైన్యంలో పనిచేస్తుండడంతో వారిద్దరు వచ్చారు. పరీక్షించగా బాబుకు రెండు కిడ్నీలలో రాళ్లు ఏర్పడి, అప్పటికే దాదాపు కిడ్నీ ఫెయిల్యూర్ పరిస్థితి ఏర్పడింది. దాంతో ముందుగా స్టెంట్లు అమర్చాం. దానివల్ల కిడ్నీలు మళ్లీ మామూలు స్థితికి చేరుకున్నాయి. ఆ తర్వాత ముందుగా ఒకవైపు, తర్వాత మరోవైపు కిడ్నీల్లోని రాళ్లను తొలగించాలని నిర్ణయించాం. ఎడమవైపు కిడ్నీలో 11 మిల్లీమీటర్లు, 9 మిల్లీమీటర్ల రాళ్లు ఉండగా, కుడివైపు కిడ్నీలో 9 మిల్లీమీటర్లు, 7 మిల్లీమీటర్ల చొప్పున రాళ్లు ఉన్నాయి. నిజానికి ఇవి పెద్దవయసువారిలో ఏర్పడినా పెద్ద రాళ్లనే చెప్పాలి. వీటిలో ముందుగా ఒకవైపు కిడ్నీకి ఒకసారి, రెండోవైపు కిడ్నీకి ఇంకోసారి ఎండోస్కొపిక్ పద్ధతిలో కుట్లు లేకుండా లేజర్ ద్వారా, ముఖ్యమైన అవయవాలకు గాయాలు కాకుండా అత్యంత జాగ్రత్తగా రాళ్లు తొలగించాము. ఇప్పుడు స్టెంట్లు కూడా తొలగించాము. ఆ తర్వాత మెటబాలిక్ పరీక్షలు, కొన్ని రక్త పరీక్షలు చేయాల్సి ఉంటుంది. పెద్ద వయసు వారిలో కంటే చిన్న పిల్లల్లో కిడ్నీల్లో రాళ్లు మళ్లీ మళ్లీ ఏర్పడే అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ పరీక్షలను బట్టి చూసి అవసరమైతే కొన్ని మందులు వాడాలి. ఇంత చిన్నవయసు పిల్లలకు అసలు రాళ్లు ఏర్పడడమే చాలా అరుదు. అందులోనూ ఏడు నెలల వయసులో రెండు కిడ్నీలకూ శస్త్రచికిత్స చేసి రాళ్లు తొలగించడం కూడా అత్యంత అరుదు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల కారణంగానే ఇలాంటివి కూడా చేయగలుగుతున్నాం" అని డాక్టర్ మనోజ్ కుమార్ వివరించారు.

గోవిందమ్మపై దాడిలో అసలైన నిందితులను అరెస్టు చేయాలి

పజా సంఘాలు భారీ ర్యాలీ

విశాలాంధ్ర -పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మపై దాడికి బాధ్యులైన అసలైన దోషులను అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బీఎస్పీ, బీఎస్ఎస్, మాల మహానాడు, వైసీపీ, కాంగ్రెస్, డీవైఎఫ్ఐ, యుఎస్ఎఫ్ఐ నేతలు పెద్దకడబూరులో ఎస్సీ కాలనీ నుండి ప్రధాన రహదారి వెంబడి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు గోవిందమ్మకు మద్దతుగా నినాదాలతో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం ఉమేష్, బీఎస్పీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న మాట్లాడుతూ గోవిందమ్మ కుమారుడు కులాంతర వివాహం కుట్రతో గోవిందమ్మను ఇంటి నుండి లాక్కొని వెళ్లి వివస్త్రను చేసి విద్యుత్ స్తంభానికి కట్టేసి దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా విమర్శించారు. గోవిందమ్మపై దాడి వెనుక ఉన్న అసలైన దోషులను ఇక్కడి ఎన్ఐ నిరంజన్ రెడ్డి రాజకీయ ఒత్తిడితో కాపాడుతున్నారని ఆరోపించారు. గోవిందమ్మ దాడి కేసులో కేవలం రజకులను మాత్రమే అరెస్టు చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గోవిందమ్మపై దాడి చేసి నెలలు గడుస్తున్నా నేటికీ కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించక పోవడం బాధాకరం అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా గోవిందమ్మపై దాడి జరిగినా జిల్లా అధికారులకు చీమ కట్టినట్లు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే కలెక్టర్, ఎస్పీ తక్షణమే స్పందించి గోవిందమ్మకు న్యాయం చేయడానికి కల్లుకుంట గ్రామాన్ని సందర్శించాలని డిమాండ్ చేశారు.

పోలీసులు గోవిందమ్మపై దాడి వెనుక ఉన్న అసలైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి కోరారు. గోవిం దమ్మకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సామేలు, బీఎస్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బతుకమ్మ, ఎన్ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు సుమాల చార్లెస్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ ఉదయ్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు అజిత్, వైసీపీ నాయకులు ముక్కరన్న, అర్లప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు పాల్గొన్నారు.

దళితులకు ఒక చట్టమూ? ఉన్నత వర్గాలకు ఒక చట్టమా?

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు సోమప్ప కూడలి నందు నాకు న్యాయం చేయాలని లిగోవిందమ్మ తలపెట్టిన దీక్షలి ఈరోజు కు 13వ రోజు కొనసాగుతుంది. ఈమెకు మద్దతుగా దీక్షలో ఏపీ ఏమర్పిఎజ్ నాయకులు జిల్లా అధికారి ప్రతినిధి జయన్న,జిల్లా నాయకులు గుండు పోగుల రంగన్న (అలియాస్)నేపాల్ మాదిగ, నాగేష్, దేవరాజు, సురేష్,జైపాల్, శాంతిరాజు కూర్చున్నారు.లి గోవిందమ్మకు మద్దతుగా సిపిఐ మహిళా జిల్లా కార్యదర్శి ఈరమ్మ మహిళా నాయకులు మల్లేశ్వరమ్మ, గోవిందమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలైన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని, గోవిందమ్మ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కల్లుకుంట లో ఈ దుశ్చర్య ఘటన జరిగి నెల రోజులవుతున్న కనీసం ఎస్పీ కలెక్టర్ ఆ గ్రామాన్ని ఇంతవరకు ఎందుకు సందర్శించలేదని? మాకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమానత్వపు హక్కు ఆర్టికల్ 15 ప్రకారం అందరినీ సమానంగా చూడాలని ఉన్నా కూడా మరి అధికార యంత్రాంగం పోలీసుల నిర్లక్ష్యం వల్ల దళితులపై వివక్షత చూపించారన్నారు. దళిత మహిళలకు దిశా చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. కలెక్టర్ ఎస్పీ పోలీసులపై సుప్రీంకోర్టు,హైకోర్ట్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

భార్యను హత్య చేసిన మద్యం బానిస

విశాలాంధ్ర-గోనెగండ్ల : దసరా కర్రి పండుగ రోజు మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని భార్య కృష్ణ వేణిని కొట్టి చంపేశాడు భర్త పక్కరప్ప. పోలీసులు తెలిపిన వివరాలు.. గోనెగండ్ల మండలం కులుమాల గ్రామానికి చెందిన కుర్వ పక్కిరప్ప, కొడుమూరు మండలం, హనుమకొండ గ్రామానికి చెందిన కృష్ణ వేణి కూతురు, కుమారుడు ఉన్నారు. వీరు కూలీ పని చేసుకొని జీవనం సాగించేవాడు. సంవత్సరం నుంచి పక్కిరప్ప పని మానేసి మద్యానికి బానిస అయ్యాడు. రోజు భార్యతో కూలీ డబ్బులు ఇప్పించుకొని మద్యం తాగేవాడు. దసరా కర్రి పండుగ రోజు మద్యం కోసం భార్యా కృష్ణవేణికి డబ్బులు అడిగాడు. భార్య భర్తల మధ్య గొడవ తీవ్ర స్థాయికి చేరుకుంది. దీంతో భార్య మాట వినకపోవడంతో భార్యను నాప రాతి రాయికు తొయ్యడంతో తలకు బలమైన రక్త గాయాలు కావడంతో కాలనీ వాసులు 108 అంబులెన్స్‌లో కృష్ణవేణికి చికిత్స కోసం ఆసుపత్రికి తగిలించారు. కృష్ణవేణి మార్గమధ్య లో మృతి చెందింది. మృతిరాలి తండ్రి భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ గంగాధర్ కేసు దర్యాప్తు చేపట్టారు.

మంత్రాలయానికి కర్ణాటక భక్తుల పాదయాత్ర

విశాలాంధ్ర, హెరాళగుంద: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శన కోసం కర్ణాటక రాష్ట్రంలో కరూర్ నుండి దాదాపు 175 మంది కర్ణాటక భక్తులు సోమవారం పాదయాత్ర చేశారు. కరూరు లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తెల్లవారుజామున 5 గంటలకు పాదయాత్రను ప్రారంభించి హెరాళగుందకు చేరుకున్నారు. గ్రామ పెద్దలు వై నారాయణరెడ్డి, లోక రెడ్డి, సురేష్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, వాసు దేవ రెడ్డి, దేవి రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రను కర్ణాటక భక్తులు ప్రారంభించారు. భక్తుడు దేవరాజు శ్రీరామ్‌నగర్‌లోని బసవేశ్వర ఆలయంలో కర్ణాటక భక్తులకు అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టారు కర్ణాటక భక్తులు మాట్లాడుతూ గత 29 ఏళ్ల నుండి రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం పాదయాత్ర చేస్తున్నామని అన్నారు మూడు రోజులపాటు పాదయాత్ర చేసి బుధవారం రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తామని అన్నారు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలంటూ పాదయాత్ర చేపట్టామని అన్నారు కర్ణాటక భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి అల్పాహార కార్యక్రమంలో గ్రామస్తులు నీలకంఠయ్య స్వామి, వినోద్ స్వామి, జంబప్ప, గవి, జె.బసవ, పాల్గొన్నారు

ప్రజలకు సత్వర న్యాయం కల్పిస్తాం

విశాలాంధ్ర, హెరాళగుంద: మండల ప్రజలకు సత్వరమే న్యాయం కల్పిస్తామని నూతన తాసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టిన కదుమూరి సతీష్ అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులు ద్వారా విచారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. నూతన తాసిల్దార్ కదుమూరి సతీష్‌కు టిడిపి మండల మాజీ కన్వీనర్ వీరన్న గౌడ, టిడిపి నాయకులు జె.బసవ, తిమ్మారెడ్డి యాదవ్, హుస్సేన్ పీరా,మండల జనసేన కన్వీనర్ అశోక్, జనసేన నాయకుడు వరాల వీరేష్ శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి స్వాగతించారు

రాబోయే వర్షాలకు రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర, సిబెళగల్ : 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు వాతావరణ శాఖ సమాచారం మేరకు తుఫాన్ వర్ష సూచన ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సి బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోతకు సిద్ధంగా ఉన్న సజ్జ, కొర్ర, వేరుశనగ, ఉల్లి, పత్తి పంటల పంటకోతను వాయిదా వేసుకోవాలని తెలిపారు. పంట కోతలు పూర్తయిన ఉల్లి మరియు వేరుశనగ పంటలకు టార్పాలిన్ల సహాయంతో పంటను కప్పి ఉంచుకోవాలని, రబీ సీజన్‌లో సాగు చేస్తున్న శనగపప్పు, వేరు శనగ విత్తనాలను తుఫాన్ తగ్గిన తర్వాత విత్తుక్కోవడం మంచిదని తెలిపారు. కంది పంట పొలాల్లో అధిక నీరు ఉండకుండా బయటికి పంపాలని సూచించారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర, సి బెళగల్ : ఈనెల 14వ తేదీ నుండి 17వ తారీకు వరకు అధిక వర్షాలు కురుస్తాయి అన్న ప్రభుత్వ వాతావరణ కేంద్రం హెచ్చరిక కారణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ టి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సి బెలగ ల్లోని తహసిల్దార్ వారి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అలాగే తుఫాన్లో అధిక వర్షాల కారణంగా ఇబ్బంది పడి నిరాశ్రయులైన వారి కొరకు ఆశ్రయం కల్పించేందుకు సి.బెళగల్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడమైనది.హెల్ప్ లైన్ నెంబర్.9502375208ను అవసరమైన ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు.

జ్యోతి రావు పూలే విగ్రహాలపై విధ్వంసం ఆపాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలపై కొనసాగు తున్న విధ్వంసాన్ని ఆపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి అన్నారు. సోమవారం పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు వరంగల్ జిల్లా సీకేఎం కాలేజ్ వద్ద ఉన్న దేశాయిపేటలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కొంతమంది గుర్తుతెలియని దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ మంత్రులు ఇలాంటి ఘటనలు పునరవృతం కాకుండా నిందితులపై కఠినమైన చర్యలు తీసుకొని బీసీల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం కుప్పకూలిపోవడం ఖాయమన్నారు. కార్యక్ర మంలో నందికొట్కూరు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోకారి, యువజనసంఘం అధ్యక్షులు శివమని, జాతీయ బిసి సంఘం నాయకులు గుడుసాహెబ్, పాల్గొన్నారు.

ఖలీల్ అహ్మద్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నంద్యాల : ఇటీవల సైబర్ మోసానికి గురై బలవన్మ రణం చెందిన ఖలీల్ అహ్మద్, హిందీ పండిట్, జెడ్‌పీహెచ్ స్కూల్, సంగపట్నం కుటుంబానికి ఆల్ మేవా సభ్యులు రూ.78,400 విరాళంగా అందజేశారు. ఇందులో రూట సభ్యులు సేకరించిన రూ.15,100తో పాటు వాట్సప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.4,500, మస్తాన్ టీచర్స్ ఇన్ఫో గ్రూప్ వారు సేకరించిన రూ.5 వేలు, భవిత కోచింగ్ సేకరించిన రూ.5వేలు, ప్యాపిలి ఫ్రెండ్స్ సేకరించిన రూ.2వేలు మొత్తం 1,10,000 లను ఆల్ మేవా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, ఎస్ మహమ్మద్ సలీం, రూట అధ్యక్షులు సైఫుల్ల, ఆల్ మేవా నాయకులు ఖాశీం, షాహిన్ నజీర్, అఫ్జల్, మహబూబ్ ఖలీల్ అహ్మద్ కుటుంబాన్ని సలీంనగర్‌లోని వారి నివాసంలో కలిసి నగదును ఇచ్చి ధైర్యం చెప్పారు. ఇటీవల ఆన్లైన్ మోసాలకు మేధావులు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా అందరూ బలవుతున్నారని, ప్రజలు ఆన్లైన్ మోసాల నుండి తమను తాము కాపాడుకోవాలన్నారు.

మద్యం దుకాణాల లైసెన్స్ అభ్యర్థులు ఖరారు

విశాలాంధ్ర. నందికొట్కూరు

నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల లైసెన్స్ అభ్యర్థులు ఖరారు కావడం జరిగిందని నందికొట్కూరు ఎక్స్చేంజ్ సిఐ రామాంజనేయులు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు, పగిడ్యాల, మిడ్తూర్, జూపాడుబంగ్లా మండలంలో ప్రభుత్వం ప్రకటించిన 10 మద్యము దుకాణాలకు లైసెన్స్ దక్కించుకున్న వారు

నందికొట్కూరు షాప్-25 కె జనార్దన్
నందికొట్కూరు షాప్-26 కొండపల్లి గణేష్
నందికొట్కూరు షాప్-27 మండ్లెం రామిరెడ్డి
నందికొట్కూరు షాప్-28 ఎస్. రవికాంత్
నందికొట్కూరు రూరల్ షాప్-29 కట్టుబడి శ్రీనివాసులు
నందికొట్కూరు రూరల్ షాప్-30 రాజేష్ కుమార్ రెడ్డి
జూపాడుబంగ్లా షాప్-31 దూదేకుల మూర్తుజావలి
మిడ్తూర్ షాప్-32 టి. రమణారెడ్డి
మిడ్తూర్ షాప్-33 ఏ వెంకటేశ్వర రెడ్డి
పగిడ్యాల షాప్-34 జి.రవీంద్రనాథ్‌రెడ్డి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిపారు.

నంద్యాల, నందికొట్కూరులలో అట్టహాసంగా 'అన్న క్యాంటీన్' ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ ల ప్రారంభంలో భాగంగా నంద్యాల పట్టణంలో అన్న క్యాంటీన్ ను అట్టహాసంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఏర్పాటు చేసిన 2 అన్న క్యాంటీన్‌లను రిబ్బన్ కట్ చేసి, ప్రజలకు భోజనం వడ్డించి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100,రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించటం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చి వారికి అన్నీ విధాలుగా అండగా ఉండాలనే లక్ష్యంతో పట్టణంలో అన్న క్యాంటీన్ లను ప్రారంభించామన్నారు. పూటకు కేవలం రూ. 5/- లకే పేదల కడుపు నింపే "అన్న క్యాంటీన్ల" ప్రారంభంతో నంద్యాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాభి, నాగార్జున, టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్, సీఐలు సుధాకర్ రెడ్డి, ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య

విశాలాంధ్ర-నందికొట్కూరు: స్థానిక జై కిసాన్ పార్క్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన అన్న కాంటీన్‌ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన అధికారులు, టిడిపి నాయకులతో కలిసి పేదలకు అన్నం వడ్డించి అక్కడే అల్పాహారం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటో రిక్షా కార్మికులు రోజూ వారీ కూలీలు, ఇతర వర్గాలకు చెందిన పేద ప్రజలకు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం లభిస్తుందని చెప్పారు. చంద్రబాబునాయుడు గతంలో సీఎంగా వున్నప్పుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్షపూరితంగా వ్యవహరించి క్యాంటీన్లను మూసివేసిందని ఆరోపించారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, చిన్నరాజు, ధర్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, మండడి వాణి, మండల కన్వీనర్లు ఖాతా రమేష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి జనసేన నాయకులు రవికుమార్ బిజెపి నాయకులు చల్ల దామోదర్ రెడ్డి టిడిపి నాయకులు ఎస్ఎండి జమీల్ బాషా, లాయర్ జాకీర్, హుస్సేన్ తాటిపాటి అయ్యన్న పాల్గొన్నారు.

ఫిర్యాదులను గడువులోపు పరిష్కరించండి

విశాలాంధ్ర-నంద్యాల : జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

రతన్ టాటాకు ఘన నివాళి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం, మానవతా శిఖరం రతన్ టాటాకు ఆళ్లగడ్డ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అపుస్మా అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ప్రజ్ఞ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు భాషా, ఉపాధ్యాయ బృందం రమేష్, మద్దిలేటి ,రాజు, మరియు విద్యార్థులు రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రతన్ టాటా కి భారతరత్న పురస్కారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి అపస్మా అధ్యక్షుడు అమిర్ భాష కోరుతూ అదే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-చాగలమర్రి : పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని చింతలచెరువు, పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో రూ.53 లక్షలతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణపనులను ప్రారంభించారు. చింతల చెరువులో రూ.15 లక్షలు, చిన్నవంగలిలో రూ.23 లక్షలు, పెద్దవంగలిలో రూ.15 లక్షల ఉపాధి నిధులతో చేపట్టిన పనులను సర్పంచ్లు మాధవి, మౌళిబాష, మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్, ఎంపీడీఓ మంజులవాణిలు భూమి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుసేన్, పీఆర్ ఏఈ కొండారెడ్డి, ఏపీఓ నిర్మల, టీడీపీ నాయకులు కేశాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, ఓబయ్య, నర్సయ్య, రమణారెడ్డి, పాలషరీఫ్, నరసింహుడు, లక్ష్మయ్య, మురళి, సంజీవరెడ్డి, అనీల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సబియా, సచివాలయాల సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : గ్రామాలలో అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని మండల తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి అన్నారు. సోమవారం పెట్నికోట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు అధికారులతో కలిసి పలు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు నిర్లక్ష్యం చేపడ్డాయన్నారు. బెలుం,బెలుం సింగవరం,పెట్నికోట, గోరుమాన్ పల్లి గ్రామాలలో పల్లె పండుగ నిర్వహించారు. టిడిపి నాయకులు గొంగటి చంద్రశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, సత్యం, శివారెడ్డి, పిఆర్ ఏఈ అన్వర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

కోటకొండ, చిలకలూరులో..

విశాలాంధ్ర రుద్రవరం . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను మండలంలోని కోటకొండ చిలకలూరు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి నాగరాజు ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహించారు. కోటకొండ చిలకలూరు గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసే పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ప్రతాప్, టిఏ సుబ్బన్న, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు రాజు, ముళ్ళ రజాక్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లెలను ప్రగతి పథకంలో నడిపించేందుకే..

విశాలాంధ్ర- ఆత్మకూరురూరల్: కిష్టాపురం, ఇందిరేశ్వరం, గ్రామాలలో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలను అధికారులు నిర్వహించారు. కృష్ణాపురంలో రూ.10 లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ ఇందిరేశ్వరం నుంచి గూడెం వరకు, రూ.2,05 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలను ముస్తాబు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీసీ రోడ్లు, కల్వర్టు, మౌలిక వసతులు కల్పించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. పల్లెలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తూ ప్రజల ప్రతి అవసరాన్ని గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పల్లె పండుగ

విశాలాంధ్ర- బనగానపల్లె: గ్రామాల అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందని మండలా అభివృద్ధి అధికారి రమణ తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పసువల, పెద్దిరాజుపాలెం, చెర్లో కొత్తూరు, గులామాలిబాద్ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పల్లె పండుగ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాల నాయుడు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూషణ, నంద్యాల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణ నాయక్ ఉపాధి హామీ టెక్నికల్ ఇంజనీర్ మక్బుల్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఏఈ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.